క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరికలు



ముత్యాలపల్లిలో ప్రసాదరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న జనసేన కార్యకర్తలు

నరసాపురం రూరల్ : వైఎస్సార్ సీపీలో చేరేందుకు ఇతర పార్టీ కార్యకర్తలు ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున పార్టీలో చేరి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తనకున్న అభిమానాన్ని ప్రజలు చాటుకుంటున్నారు. తాజాగా బుధవారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన 20 మంది జనసేనపార్టీకి చెందిన యువకులు చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ప్రసాదరాజు సమక్షంలో పార్టీ కండువాలను కప్పించుకుని పార్టీలో చేరారు. పార్టీ నాయకుడు బందన పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సోమరాజు, అజయ్, సాయికుమార్, శ్రీనివాస్, ఎ.స్యతనారాయణ, కె.సత్యనారాయణ, సునీల్, ధనుంజయ, సురేష్, సతీష్‌వర్మ, రామ్‌చరణ్, దుర్గా ప్రసాద్, గణేష్, మెహర్‌బాబు తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

బీసీలు జగన్‌ను గుండెల్లో పెట్టుకున్నారు

బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి



నరసాపురం: ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రోజు నుంచి తమ అభ్యున్నతికి, సంక్షేమానికి పాటుపడుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఈ రాష్ట్రంలో బీసీలు గుండెల్లో పెట్టుకున్నారని వైఎస్సార్ సీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కామన బుజ్జి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్రంలో బీసీ వర్గాల అభివృద్ధి కోసం సీఎం జగన్ తపనపడ్డట్టుగా ఏ నాయకుడు ముందుకు వెళ్లలేదన్నారు. బీసీల పార్టీ అని చెప్పుకునే టీడీపీ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందన్నారు. 2019 ఎన్నికలకు ముందే జగన్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి రాగానే అమల్లో పెట్టారన్నారు. నరసాపురంలో బీసీ లంతా ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు వెంట ఉన్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అండదండలతో మళ్లీ ముదునూరి మూడో సారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామాలు

మొగల్తూరు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలోని 3 గ్రామాలకు చెందిన 38 మంది వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జీరాజు విలేకరులతో తెలిపారు. వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నారని ఆయన తెలిపారు. మొగల్తూరు 1 సచివాలయం పరిధిలో ముగ్గురు, 2వ సచివాలయ పరిధిలో ముగ్గురు, 4వ సచివాలయ పరిధిలో 14 మంది, పేరుపాలెం నార్త్‌లో ఐదుగురు, రామన్నపాలెం 1 సచివాలయ పరిధిలో 13 మంది రాజీనామాలు చేశారన్నారు. దీంతో మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరకు 115 మంది వలంటీర్లు రాజానామాలు చేసినట్లు ఆయన చెప్పారు.

కిడ్నీ రోగుల జీవితాల్లో వెలుగులు

- వైఎస్సార్ సీపీ హయాంలో డయాలసిస్ పింఛన్ల అందజేత
- రూ.10 వేలు అందిస్తూ బాధితులకు బాసట

నరసాపురం రూరల్: మంచం మీద నుంచి లేవలేని స్థితిలో పండుటాకులు, దివ్యాంగులు, మానసిక దివ్యాంగులు, పోలియో బారిన పడిన ఎందరో అభాగ్యులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో వలంటీర్ల ద్వారా ఇంటింటా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారు. దేశంలో ఏ ప్రభుత్వం తీసుకోని నిర్ణయంతో పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అవ్వా తాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించడంతో పాటు ముందుగా ఇచ్చిన మాట ప్రకారం సాధారణ పింఛన్‌ల మొత్తాలను ప్రతి ఏటా పెంచుకుంటూ రూ.3వేలు అందజేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిది. అలాగే డయాలసిస్ చేయించుకునే వారికి సైతం నిరంతరాయంగా రూ.10 వేల చొప్పున పింఛన్‌ను అందజేస్తుండడంతో ఎందరో అభాగ్యులు జీవిత చమరాంకంలో ఖర్చుతో కూడుకున్న డయాలసిస్‌ను ఆరోగ్య శ్రీలో ఉచితంగా చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కడ డయాలసిస్ చేయించుకుంటున్నప్పటికీ అర్హత ఉన్నవారందరికీ రూ.10 వేలు పింఛన్ నిరంతర రాయంగా అందిస్తూ వారిపై ఆపద్బాంధవుడిలా సీఎం జగన్ నిలిచిపోతున్నారు. జిల్లాలో ప్రభుత్వాస్పత్రుల ద్వారా 158 మంది ప్రైవేట్ ఆస్పత్రుల్లో 258 మంది డయాలసిస్ చేయించుకుంటున్నారు. అంటే మొత్తం 416 మంది ప్రభుత్వం ప్రతి నెలా రూ.10 వేల చొప్పున రూ.41.60 లక్షలు పింఛన్‌గా అందిస్తున్నారు.



సరిపల్లి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు పింఛన్‌ను అందజేస్తున్న దృశ్యం (ఫైల్)

రూ.10 వేలతో భరోసా



మాది పేద కుటుంబం. నా అనారోగ్యానికి తోడు ఇద్దరు బిడ్డలతో ఇల్లు గడవడమే కష్టంగా ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి డయాలసిస్ నిమిత్తం అందిస్తున్న పింఛన్ సొమ్ములు రూ.10 వేలతో కొంత భరోసా కలిగింది. మాలాంటి వారి దీవెనలు జగన్‌కు ఎప్పుడూ ఉంటాయి. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారు.

– కందికట్ల ఇందిరా కుమారి, సరిపల్లి

జగనన్న కష్టాలు తీర్చారు



సీఎం జగన్ కష్టాలు తెలుసుకోవడమే కాకుండా ఆచరణలో చేసి చూపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారెందరో ప్రతి నెలా డయాలసిస్‌కు వేలాది రూపాయలు వెచ్చించలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో నేనున్నానంటూ ముందుకు వచ్చి రూ.10వేలు పింఛన్‌ను ఇంటి వద్దకే తీసుకువచ్చి ఇస్తున్నారు. జగనన్న కిడ్నీ రోగుల కష్టాలు తీర్చారు.

– కొల్లు దుర్గా ప్రసాద్, చినమైనవానిలంక

పేదల చెంతకు వైద్య సేవలు



వైద్య సేవలను పేదప్రజల చెంతకు తీసుకురావడం వల్ల ఎంతో మంది మాలాంటి వారికి ఖర్చుతో కూడుకున్న పెద్ద జబ్బులు వచ్చినా ధైర్యంగా ఉండగలుగుతున్నాం. జగన్‌మోహన్‌రెడ్డి సర్కారులో ఒకటో తారీఖునే పింఛన్ డబ్బులు అందడంతో డయాలసిస్ చేయించుకునేందుకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.

– చినిమిల్లి వెంకన్న, పేరుపాలెం నార్త్

ప్రైవేటు ఆసుపత్రి వైద్యానికైనా సరే



నేను భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రతీ నెలా డయాలసిస్ చేయించుకుంటున్నాను. అయినా ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా ఫించన్ సొమ్ములను అందిస్తున్నారు. ప్రభుత్వం పదివేలు సాయం చేయకపోతే వ్యవసాయ కూలీగా ఉన్న నేను చాలా ఇబ్బందులకు గురయ్యేవాడిని. ఈ ప్రభుత్వం చల్లగా ఉండాలి.

– కురమా బెన్నీ, కె.బేతపూడి

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



కిడ్నీ వ్యాధిలో స్టేజ్‌లను బట్టి డయాలసిస్ అవసరం పడుతుంది. దీనికి సంబంధించి వైద్యంలో భాగంగా ఖర్చుతో కూడుకున్న ఈ డయాలసిస్ తరచూ చేయించుకోవాల్సి వస్తుంది. అలాంటి సమయంలో ప్రభుత్వం ఇస్తున్న ఈ సొమ్ములు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. మేం ఆరోగ్యంగా ఉన్నామంటే ప్రభుత్వ సేవలు కూడా చాలా కారణం.

– వలవల పేరంటాలు, తూర్పుతాళ్లు

సకుటుంబ సపరివార సమేతంగా ప్రచారం



వేములదీవిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తనయుడు శ్రీకృష్ణంరాజు, అల్లుడు అనిర్విణ్ణ



రుస్తుంబాద గ్రామంలో ప్రచారం చేస్తున్న ప్రసాదరాజు సతీమణి శారదావాణి

నరసాపురం రూరల్: వైఎస్సార్ సీపీ నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుకు మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు బుధవారం నరసాపురం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు, అల్లుడు అనిర్విణ్ణ ఇద్దరూ నరసాపురం మండలంలోని వేములదీవి వెస్ట్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామంలో గడపగడపకూ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరో మారు ప్రసాదరాజును గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. అలాగే రుస్తుంబాద గ్రామంలో ప్రసాదరాజు సతీమణి శారదావాణి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించడానికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఆమె కోరారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేస్తే ప్రజలకు మరింత సంక్షేమం చేకూరుతుందన్నారు.

ఫ్యాన్ జోరు.. ప్రచార హోరు



చిట్టవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు



సారవలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

నరసాపురం రూరల్ : వైఎస్సార్ సీపీ విజయాని కాంక్షిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు గత రెండు రోజులుగా బూత్ లెవెల్‌లో ఇంటింటికీ తిరుగుతూ ఈవీఎం నమూనా, బ్యాలెట్ నమూనాలను ఓటర్లకు చూపుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు ఎలా వేయాలో వివరించే కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఓటరూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సంబంధించి రెండు ఓట్లు వేయాల్సి ఉంటుందని వాటిని పోలింగ్ బూత్‌లకు వెళ్లాక ఎలా వినియోగించుకోవాలో వివరించే కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని సారవ, చిట్టవరం, కె బేతపూడి, మల్లవరం తదితర గ్రామాల్లో వార్డుల వారీగా నిర్వహించారు. ప్రచార కార్యక్రమాల్లో సర్పంచ్ తాడి లక్ష్మణరావు, చల్లా సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పేరుపాలెంలో..

మొగల్తూరు : వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు గత రెండు రోజులుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం పేరుపాలెం సౌత్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు, నాయకులు మోళ్ళపర్రు ప్రాంతంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు.



పేరుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ కన్వీనర్ ఏసుబాబు, నాయకులు

పచ్చదనంతో మున్సిపల్ కార్యాలయం కళకళ

ఆహ్లాదకరంగా కార్యాలయ ఆవరణ

ప్రభుత్వ కార్యాలయాలు.. వాటి ఆవరణలు, పరిసరాల పేరు చెబితేనే నిత్యం అక్కడికెళ్లే ప్రజలు ముక్కున వేలేసుకుంటారు. పచ్చదనానికి, పరిశుభ్రతకు దూరంగా ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయనేది ప్రజల్లో ఎప్పటి నుంచో ఉన్న ప్రచారం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల అభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. నరసాపురం మున్సిపల్ కార్యాలయాన్ని చూస్తే పరిస్థితి ఎంతగా మారిందనేది అర్థమవుతుంది. కార్యాలయ ఆవరణ అంతా పచ్చని వాతావరణంతో ఆహ్లాదకరంగా ఉంది.

– నరసాపురం



ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన మున్సిపల్ కార్యాలయం ఆవరణ



కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్



ప్రహరీ పొడవునా మొక్కలతో అందంగా తీర్చిదిద్దిన వైనం



పచ్చని మొక్కలతో ఏర్పాటు చేసిన వెల్‌కమ్ బోర్డు

స్ట్రాంగ్‌రూమ్స్ వద్ద భద్రత

నరసాపురం : నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను వైఎన్ కళాశాలలో భద్రపరిచారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్స్ వద్ద పూర్తిస్థాయి భద్రత ఏర్పాటు చేశారు. బుధవారం నరసాపురం తహసీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్ స్ట్రాంగ్‌రూమ్స్‌ను పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడి, ఎలాంటి ఇబ్బందున్నా తమకు తెలియజేయాలని సూచించారు.

నేడు ఎన్నికల ప్రచారం ఇలా

నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గురువారం ఉదయం 7 గంటల నుంచి మొగల్తూరు మండలంలోని పాతపాడు గ్రామం నుంచి ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలిసి మొగల్తూరు, నరసాపురం మండలాలతో పాటు నరసాపురం పట్టణంలోనూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఈ మేరకు ఆయన కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో సంపూర్ణ ఆరోగ్యం

మొగల్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక పేదల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం గ్రామాల్లో సూపర్ సక్సెస్ అయ్యింది. ఈ డాక్టర్ విదానంలో ఇప్పటి వరుకు మండలంలో 79 క్యాంప్‌లు నిర్వహించి సుమారు 9400 మంది రోగులను పరీక్షించారు. నరసాపురం మండలంలోని తూర్పుతాళ్ళు, ఎల్‌బిచర్ల ఆసుపత్రుల పరిధిలో 150 క్యాంప్‌లు నిర్వహించి సుమారు 17950 మంది రోగులను పరీక్షించారు.104 వాహనంలో డాక్టర్, వైద్య సిబ్బంది తరలి వెళ్లి సచివాలయాల పరిధిలోని ఆరోగ్య కేంద్రంలో రోగులను పరీక్షించి మందులు అందజేస్తున్నారు. నడవలేక ఆరోగ్య కేంద్రానికి రాలేని వారు, పక్షవాతంతో బాధపడుతున్న వారి ఇంటికి స్వయంగా డాక్టర్, వైద్య సిబ్బంది వెళ్లి రోగిని పరీక్షించి మందులు అందజేస్తుండటంతో రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ విదానంలో స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లును పూర్తిస్థాయిలో నియమించడంతో ఒకరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, మరొకరు ఫ్యామిలీ డాక్టర్ క్యాంప్‌లోనూ విధులు నిర్వహించడంతో రోగులకు అందుబాటులో ఉంటున్నారు. మొగల్తూరు మండలంలో ఒక్కోటి రూ.17.50 లక్షల వ్యయంతో రూ.3.74 కోట్లతో 18 ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. రోగులకు సంబందించి సుమారు 67 రకాల మందులు అందుబాటులో ఉండటంతో పాటు 14 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు.



మొగల్తూరు పంచాయతీ పడమటిపాలెంలో ఇంటికి వెళ్ళి రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ దివ్యభారతి(ఫైల్)

ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం బాగుంది



ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం బాగుంది. రోగుల ఇళ్ల వద్దే వైద్య సాయం అందిస్తున్నాం. స్వయంగా ఓ డాక్టర్ రోగి ఇంటికి వెళ్ళి పరీక్షించడంతో వారు కూడా చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాం.

డాక్టర్ ఒ.దినేష్, మొగల్తూరు

వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

నరసాపురం రూరల్ : మండలంలోని రుస్తుంబాద గ్రామంలో బుధవారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మరణించింది. సుమారు ఉదయం 216 జాతీయ రహదారిపై సుమారు 75 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధురాలిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మృతి చెందిన వృద్ధురాలి చేతిలో సంచి ఉంది. మృతురాలు పసుపురంగు చీరపై ఆరెంజ్ కలర్ అంచుకలిగి ఉంది. వీఆర్వో మిరియాల లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని రైటర్ సత్యనారాయణ తెలిపారు.

క్లుప్తంగా

పూలపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



పూలపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేకా శేషుబాబు

పాలకొల్లు అర్బన్: గత ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నూటికి నూరుశాతం అమలు చేసిన కారణంగా ఓటు అడిగే నైతిక హక్కు వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు అన్నారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల కష్టం తెలిసిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), అలాగే ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చెరుకూరి సత్యవర్మ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు, పార్టీ నాయకులు గొర్ల శ్రీనివాస్, దొమ్మేటి శ్రీనివాస్, గంటా వెంకన్న అన్నవరపు వెంకటరమణ, దాసరి నాని, దొమ్మేటి లోకేష్, కుక్కల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

పాలకొల్లు సెంట్రల్: రక్తదానం చేయడం అంటే ప్రాణదాతలుగా నిలిచినట్లేనని రూరల్ లయన్స్ క్లబ్ సభ్యులు సంగినీడి రంగారావు అన్నారు. బుధవారం స్థానిక ఆపద్బంధు బ్లడ్ బ్యాంకులో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ తలసేమియా బాధితులకు బ్లడ్ చాలా అవసరమని అన్నారు. ఆపద్బంధు బ్లడ్ బ్యాంకు, పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్, హోప్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు ఈ నెల నుండి ఉచితంగా బ్లడ్, ఫిల్టర్ సెట్స్ అందజేయడానికి నిర్ణయం తీసుకున్నామని బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు తెలిపారు. శ్రీధర్, కడలి సతీష్, ఎస్ వినోద్, ఎం జోగిరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని పూలపల్లి 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో 11కేవీ శివదేవునిచిక్కాల ఫీడర్, పూలపల్లి ఇండస్ట్రియల్ ఏరియా ఫీడర్లలో వార్షిక మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నరసాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ బళ్ల సురేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఆగర్రు శివారు చిట్టివానిగరువు, చందపర్రు, ఆగర్రు, గోరింటాడ, భగ్గేశ్వరం, చింతపర్రు, సత్యనారాయణపురం, మైజారుగుంట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు.

నేడు గుడాల గోపి పర్యటన ఇలా

పాలకొల్లు అర్బన్: మండలంలోని లంకలకోడేరు నుంచి గురువారం ఉదయం 8 గంటలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) రోడ్డు షో నిర్వహించి ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తారని మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భగ్గేశ్వరం, చింతపర్రు, చోడేపాడు, ఆగర్రు, పందిగుంట, పెదగరువు, లయన్స్‌నగర్, బ్యాంక్ కాలనీ, యాళ్లవానిగరువు, సబ్బేవారిపేట, నాగరాజుపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

మేడపాడు వీఓఏ తొలగింపు

యలమంచిలి: మేడపాడు వీఓఏ చల్లా రామలక్ష్మి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొందనే ఫిర్యాదుపై విచారణ చేయగా నిజమేనని నిర్ధారణ కావడంతో ఆమెను విధుల తొలగించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల ఇచ్చారు. ఈ మేరకు ఆర్‌ఓ జీఎస్ఎన్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం మళ్ల సోని ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి ప్రభుత్వ ఉద్యోగులంతా నడుచుకోవాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

సర్వాంగ సుందరంగా రామయ్యహోలు కాలనీ

- వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధి పరుగులు
- 14వ ఆర్థిక సంఘం నిధులతో సమస్యలకు పరిష్కారం



టీడీపీ హయాంలో ఓటు వేయమంటూ నిరసన తెలుపుతున్న కాలనీ మహిళలు(ఫైల్)



సీసీ రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ స్తంభాలతో రామయ్య హోలు కాలనీ

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలకొల్లులో పెంకుళ్లపాడు, పెదగరువు, రామయ్యహోలు ప్రాంతాల్లో సుమారు రూ. 11 కోట్ల వ్యయంతో 70 ఎకారుల భూమిని కొనుగోలు చేయించారు. వైఎస్సార్ మరణానంతరం 2012లో కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వంలో రామయ్యహోలులో ఉన్న సుమారు పది ఎకరాలు భూమిని లబ్ధిదారులకు పంపిణీ చేసేలోపు లబ్ధిదారుల సంఖ్య పెరగడంతో జీ-ప్లస్ 1 పద్ధతిలో ఇద్దరి చొప్పున స్థలాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులు తమ తాళిబొట్టులు సైతం తాకట్టు పెట్టుకుని, గృహ నిర్మాణ శాఖ అందించే రుణాల సహకారంతో కొంత మంది ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. నాటి నుంచి 2019 వరకూ టీడీపీ ప్రభుత్వంలో కనీసం మౌలిక వసతులు రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు వంటివి ఏమి కల్పించలేకపోయారు. అయితే వైఎస్సార్ సీపీ హయాంలో రామయ్యహోలు ప్రాంతంలో అభివృద్ధి పరవళ్లు తొక్కింది. టీడీపీ హయాంలో వసతులు లేక 100 మంది ఇళ్ల నిర్మాణాలు చేసుకుంటే మౌలిక సదుపాయాలను కల్పించడంతో 550 మంది ఇళ్లను నిర్మించుకున్నారు.

14వ ఆర్థిక సంఘం నిధులతో...

14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ. 75 లక్షలు, డ్రెయినేజీకి రూ. 30 లక్షలు, 15 ఫైనాన్స్ ద్వారా రోడ్లు రూ. 39 లక్షలు, డ్రెయినేజీకి రూ. 10 లక్షలతో నిర్మాణం జరిగాయి. జనరల్ ఫండ్ ద్వారా రూ. 20 లక్షలలో మిగిలిన రోడ్లు పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఇక్కడ 80 శాతం మంది ఇళ్లు నిర్మాణం చేసుకున్నారు. తాగునీరు సౌలభ్యం కల్పించడానికి పైపులైన్లు లేక ఆలస్యమైందని త్వరలోనే పైపులైన్లు ఏర్పాటు చేయడానికి అంచనాలు సిద్ధం చేసినట్లు మునిసిపల్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతానికి మునిసిపల్ వాటర్ ట్యాంకు ద్వారా తాగునీరు అందిస్తున్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

యలమంచిలి: ఎన్నికల విధుల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు ఫొటోగ్రాఫర్ శ్రీనివాసరావులపై దాడి చేశాడనే అభియోగంపై ఇలపకుర్రు గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్‌ను మంగళవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎస్సై కాకి శివ నారాయణ తెలిపారు. అతనిని బుధవారం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికలు 2024లకు గాను పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు నియోజకవర్గ ఎన్నికల అధికారి వి స్వామి నాయుడు ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ రోజున ఏర్పాట్లు, సిబ్బందికి సదుపాయాలు, ఓటర్ స్లిప్స్ పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, సీసీ కెమెరాల ఏర్పాటులపై సమీక్షించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పీఓ, ఏపీఓల రెండవ శిక్షణకార్యక్రమానికి 220 మందికి గాను ఏడుగురు గైర్హజరయ్యారన్నారు. వీరిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం మరో 49 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

సీఎం జగన్‌తోనే బంగారు భవిష్యత్



తూర్పుపాలెం శివారు ఆనందరావుపేటలో ఎన్నికల ప్రచార పాదయాత్రలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



రోడ్డు ప్రమాద బాధితుడికి ధైర్యం చెబుతున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పోడూరు: రాష్ట్రానికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చేది సీఎం జగనన్నేనని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెం గ్రామంలో బుధవారం ఆయన ఎన్నికల శంఖారావ పాదయాత్ర నిర్వహించారు. పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ తిరిగి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. గ్రామప్రజలు అడుగడుగునా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు ఘన స్వాగతం పలికారు. వృద్ధులను, మహిళలను, యువత, చిన్నారులను ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఆప్యాయంగా పలుకరించారు. ఐదేళ్ల జగనన్న పాలనలో రాష్ట్రంలో పార్టీలు, వర్గాలు, కుల మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఆచంట నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాల్లో ప్రధాన సమస్యలను చాలావరకు పరిష్కరించామన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో 2 ఓట్లను సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను మరోసారి ఆచంట ఎమ్మెల్యేగా, గూడూరి ఉమాబాలను నరసాపురం ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటి సంక్షేమ సిరులు అందాలంటే సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని అవ్వతాతలకు, మహిళలకు, రైతులకు, యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ గుబ్బల ఉషారాణి బ్రహ్మం, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, గొట్టుముక్కల ఏసురత్నం, మేడిచర్ల పండు, ఇర్రింకి శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్, బాబి, గొట్టుముక్కల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

డెమో ఓటింగ్ యంత్రం ద్వారా అవగాహన



డెమో ఓటింగ్ యంత్రం ద్వారా వివరిస్తున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: మహిళలకు, వృద్ధులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా ఇంటికి చేరాలంటే జగనన్న వల్లే సాధ్యమవుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ అన్నారు. బుధవారం స్థానిక 11వ వార్డులో గోపికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వృద్ధులకు, మహిళలకు డెమో ఓటింగ్ యంత్రం ద్వారా ఓటు ఎలా వేయాలో వివరించారు. కార్యక్రమంలో మద్దా చంద్రకళ, కోట రత్నరాజు, చెన్ను విజయ్, పాలపర్తి కృపానాథ్, చోటగిరి రమేష్‌బాబు, పిట్టా రాజ్‌కుమార్, ఎం.రాజా పాల్గొన్నారు.

పెనుమంట్ర అభివృద్ధి శ్రీరంగనాథరాజు ఘనత



పెనుమంట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నరేష్ రాజు

పెనుమంట్ర: నాడు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలోనూ నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెనుమంట్ర గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది తన తండ్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజేనని వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు చెరుకువాడ నరేష్ రాజు అన్నారు బుధవారం ఆయన పెనుమంట్ర గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి ఎంపీ అభ్యర్థి ఉమాబాలకు, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ రంగనాథరాజుకు ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాలని కోరారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి, సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్న, ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, ఎంపీటీసీ సభ్యుడు గండి రామారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారోత్సాహం



చెరుకువాడ గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



సిద్ధాంతంలో మేనిఫెస్టో, బ్యాలెట్ అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెనుగొండ/పెనుమంట్ర: ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాలకు, అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు ఓటు వేసి గెలిపించాలంటూ పెనుగొండ, ఆచంట, పెనుమంట్రమండలాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ సభ్యులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మహిళలు భారీ స్థాయిలో ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు.

ప్రచార పర్వం



ఓడూరులో వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



భట్లమగుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



శాలిపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



ఇలపర్రులో ప్రచారం చేస్తున్న మహిళలు

గుడాల గోపిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ఆగర్తిపాలెంలో వ్యవసాయ కూలీలకు నవరత్నాల కరపత్రం అందించి ఓట్లు అభ్యర్థిస్తున్న గుడాల గోపి భార్య మంగతాయారు

పాలకొల్లు అర్బన్: పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని ప్రతీ ఒక్కరూ బలపరచాలని వైస్‌ఎంపీపీ పడవల సునీల్ బాబు కోరారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో బుధవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) భార్య మంగతాయారు ఆగర్తిపాలెంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ సునీల్‌బాబు మాట్లాడుతూ నవరత్నాల పథకాలను అమలు చేసి సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేసిన సీఎం జగన్ రుణం తీర్చుకునే సమయ వచ్చిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మద్దా చంద్రకళ, పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకర రావు, పిల్లి శ్యామ్, కాటూరి సువర్ణరాజు, అయినపర్తి రాహుల్, పితాని మురళి తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు పట్టణంలో....

పట్టణంలోని 19వ వార్డులో వైఎస్సార్ సీపీ చింతలపూడి పార్టీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీలతో కలిసి గుడాల గోపి భార్య మంగతాయారు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు షేక్ ఛాంద్ బీబీ, కోరాడ శ్రీనివాసరావు, సన్నిశెట్టి లీలాభవన్నారాయణ, బలభద్రుని బాలరెడ్డియ్య, మామిడి బాబు, నంబూరి పవన్, చెన్ను విజయ్, రేలంగి శ్రీను, తలు పూరి భుజంగరావు పాల్గొన్నారు.



19వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, గుడాల మంగతాయారు

సీఎం జగన్‌కు అండగా నిలవాలి



పెనుగొండలో రెడ్డి ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సింగిల్‌గా ఎదుర్కోలేక, పార్టీలన్నీ కూటమిగా వస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం పెనుగొండలో రెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన రెడ్డి సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కుల,మత, వర్గాలకు అతీతంగా సీఎం జగన్ రాష్ట్రంలో పరిపాలన సాగించారన్నారు. పారదర్శకంగా సంక్షేమాన్ని ప్రజల ముంగిటకు తీసుకు వచ్చారన్నారు. అయితే టీడీపీకి చెందిన వర్గం నాయకులు కుయక్తులు, దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయతిస్తున్నారన్నారు. లేనివాటిని ఉన్నట్లుగా చూపిస్తూ మోసం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో జరిగిన మంచిని అన్ని వర్గాల ప్రజలకు వివరించి, మద్దతును కూడగట్టి విజయాన్ని అందించాలనికోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘ నాయకులు మేడపాటి చిరంజీవి రెడ్డి, మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, తాడి నాగిరెడ్డి, నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి, పంచాయతీ సభ్యుడు వెలగల శ్రీనివాస రెడ్డి, జనార్ధన స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎస్ఎస్ఎస్ రెడ్డి పాల్గొన్నారు.